# పాఠం 3: యేసు పునరుత్థానం!

**పాఠ్య సారాంశం:**
పాపము నుండి మనలను విమోచించు దేవుని ప్రణాళికలో భాగంగా యేసు మరణించి తిరిగి లేచాడు. యేసు మరణము, సమాధి, మరియు పునరుత్థానము ద్వారా మనకు పాప క్షమాపణ కలుగుతుంది.

**ముఖ్య అంశము:**
యేసులో నాకు పాప క్షమాపణ కలదు.

**పాఠ్య లక్ష్యములు:**
* యేసు సిలువలో ఎందుకు మరణించి తిరిగి లేచాడో పిల్లలు చర్చిస్తారు.
* యేసును వెంబడించుటకు పిల్లలకు ఆహ్వానం ఇవ్వబడి నిశబ్దంగా ప్రార్థించుటకు అవకాశం ఇవ్వబడుతుంది.

**బైబిలు భాగము:**
మత్తయి 26:36–28:10

**ముఖ్య వచనము:**
**యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు.**
రోమీయులకు 10:9

**అవసరమైన వస్తువులు:**
* బైబిలు
* సూపర్‌బుక్ ఎపిసోడ్ #111
* ఒక కుర్చీ



## ఆరంభం *(సుమారుగా 5 నిమిషాలు)*

ఈ రోజు మరలా మిమ్మును చూడడం సంతోషకరం. ఇది మీ మొదటి సారి అయితే, మీకు స్వాగతం! మీరు మరొకసారి ఇక్కడికి వస్తున్నట్లయితే, చాలా సంతోషం. ఇంతకు ముందు పాఠంలో ఇక్కడ ఉన్నవారు, మనము ఏమి నేర్చుకున్నామో చెప్పగలరా?

*పిల్లలు చెప్పు కొన్ని జవాబులను విని ముందుకు కొనసాగండి.*

మునుపటి సెషన్ లో ఇతరులకు మొదటి స్థానము ఇచ్చుటను గూర్చి ఒక ప్రత్యేకమైన వ్యక్తి, దేవుని కుమారుడైన యేసు నుండి నేర్చుకున్నాము. ఈ రోజు, యేసును గూర్చి ఒక ప్రాముఖ్యమైన విషయమును నేర్చుకోబోతున్నాము.

బైబిలును చదువుకొనుట ద్వారా యేసును గూర్చి మనము అనేక విషయాలు నేర్చుకోవచ్చు. భూమి మీదికి యేసు ఒక విశేషమైన పని కొరకు వచ్చాడు; అది మన పాపముల నుండి రక్షించుట. మనము పాప క్షమాపణ పొందుట కొరకు యేసు గొప్ప వెలను చెల్లించాడు. మన ముఖ్య అంశము ద్వారా యేసు ఇచ్చిన పాపక్షమాపణను గుర్తుచేసుకోవచ్చు.

## ముఖ్య అంశము

కదలికలతో ముఖ్య అంశమును పరీక్షించుచుండగా నన్ను వెంబడించండి:

**యేసులో** *(ఆకాశము వైపుకు మీ చేతులు పైకెత్తండి.)*
**నేను** *(మీ చేతులను ఛాతి మీదికి లాగండి.)*
**క్షమాపణ పొందగలను.** *(మీ ఛాతి నుండి చేతులను క్రిందికి దింపండి.)*

*ముఖ్య అంశమును అనేకసార్లు పునరావృతపరచండి. తరువాత ముందుకు కొనసాగండి.*

ఈ రోజు, యేసులో ఉన్న క్షమాపణను గూర్చి మనము నేర్చుకోబోతున్నాము. మనమంతా పాపం చేస్తాము, అంటే దేవుడు వద్దని చెప్పిన పనులు చేస్తాము. కాబట్టి, మనందరికి క్షమాపణ అవసరం. మన సూపర్‌బుక్ ఎపిసోడ్ లో, క్రిస్, జాయ్, మరియు గిజ్మోలు మనందరి కొరకు యేసు చేసిన త్యాగమును గూర్చి నేర్చుకోబోతున్నారు. మీరు చూస్తుండగా, అక్కడ ఉన్న ప్రజల మధ్య ఉండి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఒకసారి ఊహించుకోండి.

## సూపర్‌బుక్ ఎపిసోడ్ #111ను చూపించండి *(సుమారుగా 30 నిమిషాలు)*

యేసు మన పాపముల కొరకు మరణించి దేవుని ఘనపరచి మనలను స్వతంత్రులను చేయుటకు మరణము నుండి తిరిగి లేచాడు. సిలువ మీద ఆయన చేసిన త్యాగం వలన, మనము పాప క్షమాపణ పొందవచ్చు. యేసును రక్షకునిగా అంగీకరించి నమ్మినట్లయితే, మనము నిత్యత్వమును ఆయనతోను దేవునితోను గడపవచ్చు.

## చర్చ & ముఖ్య వచనము *(సుమారుగా 10 నిమిషాలు)*

ఇప్పుడు నేను మిమ్మును కొన్ని ప్రశ్నలు అడుగుతాను. మీ ప్రక్కవారితో మొదటి ప్రశ్నను కొద్ది సేపు చర్చించండి.

**ప్రశ్న#1:** యేసు సిలువ మీద ఎందుకు మరణించాడు?
**సాధ్యమైన జవాబులు:** లోకమును పాపము నుండి రక్షించుటకు ఆయన మరణించాడు. యేసు మనలను ప్రేమిస్తున్నాడు కాబట్టి దేవుని ప్రణాళికను నెరవేర్చుటకు మరణించాడు. దేవునితో మన అనుబంధమును తిరిగి పొందుటకు యేసు మరణము మరియు పునరుత్థానము మనకు ఒక అవకాశమును ఇస్తాయి.

మరొక ప్రశ్న. దీనిని కూడా కొద్ది సేపు మీ ప్రక్క వారితో చర్చించండి.

**ప్రశ్న #2:** యేసు మరణము నుండి తిరిగి లేచుట ఎందుకు అవసరమని మీరనుకొనుచున్నారు?
**సాధ్యమైన జవాబులు:** యేసు మరణము నుండి లేచుట ఆయన శక్తిని తెలియజేసింది. ఆయన మరణము కంటే, సమాధి కంటే శక్తివంతుడు. పాపమును, శత్రువు యొక్క శక్తిని జయించుటకు యేసు మరణము నుండి తిరిగి లేచెను. యేసు సమాధి నుండి తిరిగిలేచి నేడు కూడా సజీవుడైయున్నాడు.

మీ సంభాషణలను మీలో ఎవరైనా పంచుకోవాలనుకుంటున్నారా? *(కొన్ని జవాబులను విని వాటికి స్పందించండి.)* కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చూద్దాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

యేసు మన కొరకు చేసిన దానికి మనము ఎలా స్పందించగలము? బైబిలులో, యేసు మరణించి తిరిగిలేచాడు అని నమ్మితే చాలు అని చదువుతాము. మనము యేసును నమ్మిన యెడల, యేసు ప్రభువని నోటితో ఒప్పుకోవాలి. యేసును నమ్మి ఆయనను అంగీకరించినప్పుడు, మనము క్షమాపణ అవసరమున్న పాపులమని ఒప్పుకోవచ్చు. యేసు మన పాపములను క్షమించినప్పుడు, మనము పాపక్షమాపణ పొంది నిత్య జీవము కొరకు నిరీక్షణను పొందుతాము!

*మీ బైబిలును తెరచి ముఖ్య వచనమును పంచుటకు సిద్ధపడండి.*

బైబిలులోని, క్రొత్త నిబంధన పుస్తకమైన రోమా పత్రిక, 10వ అధ్యాయము, 9వ వచనము, ఇలా చెబుతుంది:

**"యేసు ప్రభువని" నీ నోటితో ఒప్పకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.**

*ముఖ్య వచనమును పిల్లలు కొన్నిసార్లు వల్లించిన తరువాత ముందుకు కొనసాగండి.*

## అభ్యాసిక పాఠము & ముగింపు *(సుమారుగా 15 నిమిషాలు)*

యేసు మాత్రమే మన రక్షణకు మార్గమైయున్నాడు. రక్షింపబడుటకు, మనము యేసును విశ్వసించాలి, ఆయన ప్రభువని అంగీకరించాలి, మనము పాపులమని ఒప్పుకొని క్షమాపణ కోరాలి. పాప క్షమాపణ పొందుటకు మనము చేయగలిగినది ఏమి లేదు. అయితే మనము పొందు క్షమాపణ ఉచితము కాదు. అది వెల చెల్లించి కొనబడినది: యేసు మరణించి తిరిగి లేచాడు. మనము పొందవలసిన శిక్షను ఆయన పొందాడు. ఆయన వెల చెల్లించాడు. మనము చెయ్యవలసినదల్లా యేసు ఇచ్చు క్షమాపణను అంగీకరించటమే.

యేసు మన నిమిత్తం చేసిన దానికి స్పందించుటకు దేవుడు మనకు ఒక స్పష్టమైన మార్గమునిచ్చాడు: మన హృదయములలో విశ్వసించి నోటితో ఒప్పుకొనుట. దీని అర్థం ఏమిటి? అనగా యేసు ప్రభువని, మనము ఆయనను అనుసరిస్తున్నామని ప్రజలకు చెప్పుట. యేసు వారిని ప్రేమిస్తున్నాడని మరియు వారి కొరకు మరణించాడని మనము వారితో చెబుతాము.

హృదయములో విశ్వసించుట అంటే ఏమిటి? విశ్వాసము అనేది నమ్మకమునకు మరొక పదము. మన క్రియల ద్వారా మనము ఇతరులను నమ్ముచున్నామని చూపుతాము. ఈ కుర్చీని అక్కడికి తీసుకువెళ్లండి. "ఆ కుర్చీ నా బరువును ఆపగలదు" అని మీతో చెప్పి, నేను ఇక్కడే ఉంటే, కుర్చీ నా బరువును ఆపగలదని నా క్రియలు చెబుతున్నాయా?

*వారి స్పందన వినండి. కుర్చీ దగ్గరకు సగం దూరం వెళ్లండి.*

ఇప్పుడు?

*వారి స్పందన వినండి. కుర్చీ ముందు నిలబడండి.*
ఇప్పుడు? నేను కుర్చీ ముందు నిలబడియున్నాను. కాబట్టి, కుర్చీ నా బరువు ఆపగలదు అని నేను ఎప్పుడు చూపగలను? *(కొన్ని స్పందనలు విని, కుర్చీలో కూర్చోండి.)* కుర్చీలో కూర్చున్నప్పుడు.

యేసు విషయములో కూడా ఇదే నిజమైయున్నది. యేసును పోలి నడిచినప్పుడు, మనలో ఉన్న యేసును ఇతరులకు చూపుతాము. యేసు దేవుని ప్రేమను ఇతరులకు చూపాడు. యేసు ఇతరులకు మొదటి స్థానం ఇచ్చాడు. యేసు కృతజ్ఞుడు మరియు ఉదార స్వభావం కలిగియున్నాడు. మనము కూడా అలానే ఉండాలి. మనము యేసు వలె వ్యవహరించుట మొదలు పెట్టినప్పుడు, ప్రజలు మన హృదయాలలో మార్పులు చూస్తారు. యేసును రక్షకునిగా అంగీకరించి ఆయన ఇచ్చు క్షమాపణ పొందినప్పుడు మన హృదయములు మారటం ఆరంభమవుతుంది.

నేను మీ కొరకు ప్రార్థిస్తాను. మనము ప్రార్థించునప్పుడు, యేసు ప్రభువని నోటితో అంగీకరిస్తాము, దేవుని ఎదుట పాపములను ఒప్పుకుంటాము. నేను గట్టిగా ప్రార్థన చేస్తాను. మీకు నచ్చినట్లయితే మీరు మౌనంగా ప్రార్థించవచ్చు.

దేవా, నేను పాపినని ఒప్పుకొనుచున్నాను. నన్ను రక్షించుకొనుటకు నేను ఏమి చేయలేను. నీవు లేకుండా నేను నశించిపోతాను. అయితే, నా పాపముల శిక్షను భరించుటకు నీవు నీ కుమారుడైన యేసును పంపావు.

యేసు మరణించి తిరిగిలేచాడని, ఆయన ప్రభువని నేను నమ్ముచున్నాను. దేవా, నన్నురక్షించినందుకు వందనాలు. యేసూ, నన్ను స్వతంత్రునిగా చేయుటకు నా కొరకు మరణించినందుకు వందనాలు. నిన్ను వెంబడించుటకు మరియు నీ గురించి ఇతరులకు చెప్పుటకు నాకు సహాయం చేయుము. ఆమెన్.

*ఒక్క నిమిషం.*

దేవా, నీ ప్రేమ మరియు జ్ఞానములో, మా పాపముల కొరకు సిలువ మీద మరణించుటకు నీ కుమారుని పంపినందుకు వందనాలు. మా ప్రభువైన యేసు మా పాప క్షమాపణ కొరకు మరణించి తిరిగి లేచాడు. యేసు, మా కొరకు జీవితమును అర్పించినందుకు వందనాలు. యేసు, మేము నిన్ను నమ్ముచున్నాము మరియు విశ్వసించుచున్నాము. ఆమెన్.

యేసును వెంబడించుటను గూర్చి మరి ఎక్కువగా మీరు తెలుసుకోవాలనుకుంటే, తరువాత నాతో మాట్లాడండి.

ఈ రోజుకు మన వద్ద ఉన్న సమయము ఇంతే. మాతో సమయము గడిపినందుకు ధన్యవాదాలు. మనము వెళ్లుటకు ముందు, ముఖ్య అంశమును మరొకసారి చెబుదాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు